ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 28.11.2025 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశ ప్రాచీన నాగరికత ఎల్లప్పుడూ ప్రపంచానికి వసుధైవ కుటుంబం అనే సందేశాన్ని అందిస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

2. జాతీయ లక్ష్యానికి అంకితమైన తొమ్మిది తీర్మానాలకు పౌరుల నిబద్ధత అవసరమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

3. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో దేశ స్థూల దేశీయోత్పత్తి GDP 8.2 శాతంగా నమోదైంది.

4. దేశవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ కింద 17 కోట్ల గ్రామీణ ఇళ్లకు నీటి కనెక్షన్లు అందించినట్లు కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్ వెల్లడించారు.

------------------------

**PREZ-LUCKNOW**

సమాజాన్ని మరింత సమ్మిళితంగా, శాంతియుతంగా, ఆరోగ్యంగా, విలువ ఆధారంగా నిర్మించేందుకు భారత ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా యోగా, ధ్యానాన్ని ప్రోత్సహించడం, అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రచారానికి నాయకత్వం వహించడం అందుకు నిదర్శనం అని రాష్ట్రపతి అన్నారు. 2025-26 సంవత్సరానికి బ్రహ్మ కుమారీల వార్షిక ఇతివృత్తమైన 'ప్రపంచ ఐక్యత, విశ్వాసం కోసం ధ్యానం' కార్యక్రమం ప్రారంభోత్సవం లక్నోలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి

పాల్గొని ప్రసంగించారు. భారతదేశ ప్రాచీన నాగరికత ఎల్లప్పుడూ ప్రపంచానికి వసుధైవ కుటుంబం అనే సందేశాన్ని అందిస్తుందని ద్రౌపది ముర్ము అన్నారు. నేడు, ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పుడు, ఈ ఆలోచనలు మరింత సందర్భోచితంగా మారుతున్నాయన్నారు. బ్రహ్మ కుమారీల ప్రచారం ఇందులో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొనారు.

**NSD**

----------------------

**REV. PM KARNATAKA**

జాతీయ లక్ష్యానికి అంకితమైన తొమ్మిది తీర్మానాలకు పౌరుల నిబద్ధత అవసరమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు కర్నాటక ఉడిపిలోని శ్రీ కృష్ణ మఠం భక్తులను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగిస్తూ, నీటిని, నదులను సంరక్షించడానికి, ఏక్ పేడ్ మా కే నామ్‌లో భాగం కావాలని, పేదరికం నుండి కనీసం ఒక వ్యక్తిని ఉద్ధరించడానికి, మన ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవడానికి స్వదేశీ ఉద్యమాన్ని ప్రోత్సహించడానికి.. సాధువులు, భక్తులు, పౌరుల మద్దతును ఆయన కోరారు. సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, చిరుధాన్యాలను ఉపయోగించి ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించాలని సూచించారు. చమురు వాడకాన్ని తగ్గించి యోగాను మన దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ఈరోజు ప్రధానమంత్రి ప్రస్తావించిన తొమ్మిది తీర్మానాలలో, మన పురాతన లిఖిత ప్రతుల పరిరక్షణ కూడా ఉంది. మన ప్రాచీన జ్ఞానాన్ని తదుపరి తరానికి అందించాలని మోదీ అన్నారు. వారసత్వం, సంప్రదాయాలకు ప్రసిద్ధి చెందిన 25 ప్రదేశాలను సందర్శించాలని కూడా మోదీ భారతీయులకు పిలుపునిచ్చారు. శ్రీకృష్ణుని బోధనలైన భగవద్గీత కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రేరణనిస్తుందని ప్రధానమంత్రి చెప్పారు.

**BYTE – PM MODI**

ఈ సందర్భంగా బంగారు పూతతో కూడిన తీర్థ మండపాన్ని కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు.

**NSD**

----------------------

**REV GDP DATA**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో దేశ స్థూల దేశీయోత్పత్తి (GDP) 8.2 శాతంగా నమోదైంది. తయారీ, ద్వితీయ, తృతీయ రంగాలలో మెరుగైన పని తీరు కారణంగా ఈ వృద్ధి సాధ్యపడింది. కాగా అంతకుముందు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జీడీపీ 7.8 శాతం నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో దేశ GDP 8.7 శాతం పెరిగింది. దేశ స్థూల దేశీయోత్పత్తిలో 14 శాతం వాటా కలిగిన తయారీ రంగం రెండవ త్రైమాసికంలో 9.1 శాతం పెరిగింది.

**NSD**

----------------------

**PM GDP GROWTH**

ఈ విజయం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన అనుకూల విధానాలు, సంస్కరణల అమలును ఈ జీడీపీ వృద్ధి ప్రతిబింబిస్తుందని మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. దేశ ప్రజల కృషికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. ప్రతి పౌరుడికి జీవన సౌలభ్యాన్ని సులభతరం చేసేందుకు ప్రభుత్వం సంస్కరణలను కొనసాగిస్తుందని ప్రధానమంత్రి చెప్పారు.

**NSD**

----------------------

**SHEKHAWAT – TOURISM**

దేశంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన యుగే యుగేన్ భారత్ మ్యూజియంతో సహా సంస్కృతి, పర్యాటక రంగానికి సంబంధించిన ప్రాజెక్టులకు బడ్జెట్‌ను పెంచడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ఇండస్ట్రీ చాంబర్ FICCI 98వ వార్షిక సర్వసభ్య సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ... గత సంవత్సరం 50 ఐకానిక్ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో  పర్యాటక రంగానికి బడ్జెట్‌ను పెంచాలని ఆర్థిక మంత్రిత్వ శాఖను కూడా కోరినట్లు షెకావత్ చెప్పారు.

**S/B – SHEKHAWAT**

రానున్న సంవత్సరాల్లో పర్యాటక రంగం వాటాను పెంచడానికి ప్రభుత్వ దార్శనికత బ్లూప్రింట్‌ను కూడా మంత్రి ఆవిష్కరించారు. దేశ GDPలో పర్యాటకం 10 శాతానికి పైగా దోహదపడుతుందని, ఇది ఒక ప్రధాన వృద్ధి చోదక శక్తిగా నిలుస్తోందని మంత్రి అన్నారు.

**NSD**

----------------------

**PM CYCLONE DITWAH**

శ్రీలంకలో దిట్వా తుపాన్ ప్రభావంతో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాల ఈ ఘటన నుంచి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తన సందేశంలో పేర్కొన్నారు. కాగా భారత్ కు అత్యంత సన్నిహిత సముద్ర పొరుగ దేశంగా ఉన్న శ్రీలంకకు సంఘీభావం తెలుపుతూ ఆపరేషన్ సాగర్ బంధు కింద భారత్ సహాయ సామాగ్రిని, కీలకమైన విపత్తు నిర్వహణ సామాగ్రిని మానవత సహాయన్ని అందించింది. మునుముందు మరింత సహాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి చెప్పారు.

**NSD**

----------------------

**JAISHANKAR - SAGAR BANDHU**

తుఫాను నేపథ్యంలో భారత్ ఆపరేషన్ సాగర్ బంధును ప్రారంభించిందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు తెలిపారు. కొలంబోలో ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ ఉదయగిరి సహాయ సామగ్రిని అందజేశాయని డాక్టర్ జైశంకర్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలియజేశారు. తదుపరి చర్యలు కొనసాగుతున్నాయని జైశంకర్ పేర్కొన్నారు.

**NSD**

----------------------

**PM-ARTICLE**

స్పష్టమైన విధానాలు, పటిష్టమైన ప్రణాళిక, క్షేత్రస్థాయిలో ప్రయత్నాలతో దేశంలో బాల్య వాహహాలను పూర్తిగా నిర్మూలించేందుకు భారత్ కృష చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

అన్నారు. మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి రాసిన కథనాన్ని సామాజిక మాద్యమంలో పోస్టు చేస్తూ ప్రధానమంత్రి ఈ విషయం చెప్పారు. బాల్య వివాహ రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాలని మంత్రి తన కథనంలో పిలుపునిచ్చారు.

**NSD**

**----------------------**

**JAL SHAKTI - SUMMIT**

దేశవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ కింద 17 కోట్ల గ్రామీణ ఇళ్లకు నీటి కనెక్షన్లు అందించినట్లు కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్ తెలిపారు. న్యూఢిల్లీలో ఈ రోజు సుజలాం భారత్ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలోని ప్రతి పౌరుడికి సుస్థిరమైన నీటి భద్రతా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు. నీటిని సంరక్షించేందుకు శాస్త్రీయ సుస్థిరమైన ప్రణాళికలను రూపొందించేందుకు ఈ సదస్సు సమగ్ర దేశవ్యాప్త ప్రయత్నంలో భాగమని మంత్రి అన్నారు.

**BYTE- CR PATIL**

తీవ్రమైన నీటి కొరత ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో భూగర్భ జలాలను పునరుద్దరించేందుకు, నీటి లభ్యతను మెరుగుపరిచేందుకు 65 శాతం MGNREGA నిధులను కేటాయించామని పాటిల్ తెలిపారు. నీటి సంరక్షణలో కీలక పాత్ర పోషించే ప్రజల భాగస్వామ్యంపై రచించిన జల్ సంచయ్ జన్ భాగీరథి 1.0 పుస్తకాన్ని కూడా మంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు.
సమృద్ధి ఎంసీఏడీ, గంగా పల్స్ పబ్లిక్ పోర్టల్ ను కూడా మంత్రి ప్రారంభించారు.

**NSD**

**----------------------**

**EC-SIR**

ప్రత్యేక సమగ్ర సవరణ SIR రెండవ దశ ప్రారంభించినప్పటి నుండి 50 కోట్ల 68 లక్షలకు పైగా ఎన్యూమరేషన్ ఫామ్స్ ను ఓటర్లకు పంపిణీ చేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఈ దశలో దాదాపు 51 కోట్ల మంది ఓటర్లకు ఫామ్ లు పంపిణీ చేసినట్లు పేర్కొంది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ నెల 4న రెండవ దశ ఓటర్ల జాబితా SIR ప్రారంభమైంది.

ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు వీటిలో ఉన్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న తుది ఓటర్ల జాబితా ప్రచురణతో ఓటర్ల జాబితా సవరణ ముగుస్తుంది.

**NSD**

---------------------

**SYED MODI BADMINTON**

లక్నోలో జరుగుతున్న సయ్యద్ మోడీ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత షట్లర్ తన్వి శర్మ ఈరోజు సెమీఫైనల్‌కు చేరుకున్నారు. క్వార్టర్ ఫైనల్స్ లో హాంకాంగ్‌కు చెందిన సిన్ యాన్ హ్యాపీలో ను తన్వి శర్మ 21-13, 21-19 తేడాతో ఓడించారు. మరోవైపు మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ట్రీసా జాలీ హరిహరన్ అమ్సకరుణన్ ఆస్ట్రేలియాకు చెందిన అండికా రామదియన్స్యా నోజోమి షిమిజు జోడిని 21-18, 21-14 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నారు.

**NSD**

---------------------

**IMD-WEATHER**

దేశంలోని తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, మాహే, కేరళ రాష్ట్రాల్లో ఈ రోజు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------

**NEELAM::JATIN DP-I 28-11-2025**

**PREZ-LUCKNOW**

President Droupadi Murmu today said that the Government of India is taking several important steps to make society more inclusive, peaceful, healthy, and value-based. Promoting yoga and meditation globally and spearheading the International Day of Yoga campaign are such initiatives. President was speaking at the launch ceremony of Brahma Kumaris' annual theme for 2025-26, 'Meditation for World Unity and Trust. She said that

India's ancient civilization has always given the world the message of Vasudhaiva Kutumbakam. Today, when the world is facing many challenges, these ideas become even more relevant. The Brahma Kumaris' campaign will play an effective role in this.Mentioning the government's efforts in inculcating values in the society the President said that the National Education Policy also includes a value-based education initiative. Programs are also being implemented to promote women's dignity and social inclusion. She called upon fellow countrymen to play their part in building a peaceful and trusting world and also begin the process of not only moving forward but also looking within.

Chief Minister of state Yogi Adityanath said on the occasion that controlling our own mind is very important and it is well said in our ancient literature and traditions. He said that terrorism is also an outcome of out of control mind. After the launching the President distributed Flag and Kalash to 5 women and 5 men each. Later in the afternoon the President will grace the closing ceremony of the diamond jubilee celebrations of Bharat Scouts and Guides and address its 19th National Jamboree. After a gap of 61 years, the event was held in Lucknow. Around 33,000 Scouts, Guides, Rovers, and Rangers from various Indian states, along with over 1,500 youth delegates from the Asia-Pacific region, including the Maldives, Nepal, Sri Lanka, and Saudi Arabia participated in the event.

**<><><>SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/1329 HRS**

**NEELAM::JATIN DP-I 28-11-2025**

**REV. PM KARNATAKA**

Prime Minister Narendra Modi sought citizens' commitment to nine resolutions dedicated to the national cause. Addressing the devotees of Sri Krishna Mutt in Udupi today, he sought the support of seers,devotees and citizens to conserve water and our rivers, be part of Ek Ped Maa Ke Naam, uplift atleast one poor person from poverty and encourage Swadeshi movement for safeguarding our Economy and our entrepreneurs. He also called upon the countrymen to encourage natural farming, lead a healthy lifestyle using Millets, reduce oil usage and adopt Yoga as part of our daily life. Among the nine resolutions mentioned by the Prime Minister today, the conservation of our ancient manuscripts was one among them. He said our ancient knowledge should be passed on to the next generation. He also

called upon Indians to visit 25 places known for its herigate and traditions. The Prime Minister pointed out that Bhagavad Gita which is the teachings of Lord Krishna is an inspiration to most of the programmes of the Central Government. May it is Sarvejana Sukhino Bhavantu, Vasudaiva Kutumbakam or Dharmo Rakshati Rakshitaha have motivated Ayushman Bharat, PM Awas, Nari Shakti Abhiyan, Solar alliance mission or Mission Sudarshana Chakra national security programme. He noted that Bhagavad Gita speaks of peace and also our resolve to ensure peace. Hence he said that the Government is working in this direction. During his visit in Sri Krishna Mutt in Udupi today he was part of group recitation of Bhagawad Geetha known as Gita Parayana. He inaugurated the gold plated Tirtha Mantapa and dedicated gold plated Kanaka Kindi, a sacred window that lord Krishna is believed to have opened for his devotee saint Kanakadasa. Governor Thaawarchand Gehlot, Union Minister Prahlad Joshi, Dharmastala Dharmadhikari Sri Veerendra Heggade and Udupi Putthige Mutt seer Sugunendra Teertha swamiji among others were present on this occasion. The Puttige Seer gave the title of Bharata Bhagya Vidhata to the Prime Minister on this occasion.

**<><><>SUDHINDRA /BENGALURU/MAIL/1336 HRS**

**BS EP-1 28.11.2025**

**PM CYCLONE DITWAH**

Prime Minister Narendra Modi expressed condolences to the people of Sri Lanka who lost their loved ones due to Cyclone Ditwah. In his message, Mr Modi wished for the safety, comfort and swift recovery of all affected families. He said that India has urgently dispatched relief materials and vital Humanitarian Assistance and Disaster Relief support under Operation Sagar Bandhu in solidarity with its closest maritime neighbour. He said that India is ready to provide more aid and assistance.

**<><>Suparna/1547 hrs**

**BS EP-1 28.11.2025**

**PM-ARTICLE**

Prime Minister Narendra Modi today said that India is on the way to eradicate child marriage with clear policies, sustained action, and grassroots efforts. The Prime Minister said this in a social media post while sharing an article written by Women and Child Development Minister

Annpurna Devi. The Minister in her article gave the call for a child marriage Free India.

**RISHU/SUPARNA/1534 HRS**

**BS EP-1 28.11.2025**

**JAISHANKAR - SAGAR BANDHU**

External Affairs Minister Dr S Jaishankar today said India has initiated Operation Sagar Bandhu in the wake of Cyclone Ditwah. In a social media post, Dr Jaishankar informed that INS Vikrant and INS Udaygiri have handed over relief material at Colombo. He added that further steps are underway.

**Suparna/1641 hrs**

**BS EP-II 28.11.2025**

**SYED MODI BADMINTON**

In Badminton, Indian shuttler Tanvi Sharma advanced into the semifinals of Syed Modi International Badminton tournament in Lucknow today. The 16 year old defeated Sin Yan Happy Lo of Hong Kong by 21-13, 21-19, in quarterfinals. This win, followed by her massive upset in the second round against the former world champion Nozomi Okuhara. Following her, Unnati Hooda also reached the semi-finals with a three-game 21-15, 13-21, 21-16 win against Rakshitha Ramraj in an all-Indian quarterfinal. On the other hand, the new Indian mixed doubles pairing of Treesa Jolly and Hariharan Amsakarunan also reached the semi-finals in Lucknow. They defeated the Australian pairing of Andika Ramadiansyah and Nozomi Shimizu in straight games, 21-18, 21-14, to reach their maiden semi-final on the tour.<><><>

**RUPESH/NET/1654 HRS**

**BS EP-I**
**28.11.2025**

**REV GDP DATA**

The Country's gross domestic product (GDP) registered a robust 8.2 percent growth in the second quarter of the current financial year, driven by strong performance in the manufacturing, secondary, and tertiary sectors. GDP growth in the second quarter was higher than the 7.8 percent recorded in the first quarter of the current financial year and the 5.6 percent seen in the corresponding period last year. The country's nominal GDP grew by 8.7 percent during the second quarter of this financial year. Manufacturing, which makes up 14 per cent of the country's Gross Domestic Product, rose by 9.1 per cent in the second quarter, up from 2.2 per cent in the same quarter last financial year.

**<><>ANKIT/1707 HRS**

**BS EP-I 28.11.2025**

**PM GDP GROWTH**

Prime Minister Narendra Modi has hailed the 8.2 percent GDP growth in the second quarter of the current financial year. In a social media post, Mr Modi termed the growth as encouraging and said that it reflects the impact of government's pro-growth policies and reforms. He added that it also reflects the hard work and enterprise of country's people. The Prime Minister asserted that the government will continue to advance reforms and strengthen Ease of Living for every citizen.

**BHANU/1751**

**NEELAM DP-I**

**28-11-2025**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast cold wave conditions in parts of Punjab today. Places over Tamil Nadu Puducherry, Karaikal, Andhra Pradesh, Kerala and Mahe are also expected to receive moderate to heavy rainfall during the day. The Weather Agency also predicted thunderstorms and lightning over Andaman and Nicobar Islands till tomorrow. Dense fog conditions are likely to prevail today over parts of

Delhi, Haryana, Chandigarh, Himachal Pradesh and Odisha.

Meanwhile, the air quality in Delhi-NCR continues to remain in very poor quality. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the region was recorded at 374 as of 1 PM today. In view of the deteriorating air quality, the Commission for Air Quality Management has imposed Stage- III of the Graded Response Action Plan in the national capital and adjoining areas.

**PRIYA/1326 HRS**

**BS EP-I 28.11.2025**

**JAL SHAKTI - SUMMIT**

Jal Shakti Minister CR Patil today said that 15 crore rural households across the country have been provided tap water connections under the Jal Jeevan Mission. Addressing the Vision for Sujalam Bharat Summit in New Delhi, Mr Patil reiterated the government’s commitment towards ensuring sustainable water security for every citizen. He said, this summit is the part of a comprehensive nationwide effort for building a scientific and sustainable approach to conserve water. Mr Patil also said that 65 percent of the MGNREGA fund will now be allocated towards areas facing acute water scarcity to revive groundwater levels and improve water availability. Talking exclusively to Akashvani News, Jal Shakti Minister said that with the help of Sujalam vision the dream of making India a developed nation by 2047 will be realized.

**(BYTE- CR PATIL( IN GNR MAIL)**

On this occasion, Mr Patil launched a book Jal Sanchay Jan Bhagidari 1.0 at the summit, highlighting the crucial role of community participation in water conservation. He also launched Samridhi MCAD and Ganga Pulse Public Portal. Emphasizing on community-driven initiatives, Mr Patil called for active public participation in country's water conservation mission.

**<><><><>**

**SHIVANG/ 1528 HRS**

**BS EP-I 28.11.2025**

**SHEKHAWAT - TOURISM**

Culture and Tourism Minister Gajendra Singh Shekhawat said that the government is working to increase the budget for projects related to culture and tourism, including the proposed Yuge Yugeen Bharat Museum. Addressing the 98th Annual General Meeting of Industry chamber FICCI in New Delhi today, Mr. Shekhawat said, after last year announcement to develop 50 iconic tourist destinations to global standards, the Finance Ministry has also been asked to increase the budget for tourism.

**(S/B - SHEKHAWAT)**

He also laid down the vision and blueprint of the government to increase the share of the tourism sector in the coming years. The Minister said, tourism will contribute to more than 10 per cent of the GDP and be a major growth driver. He said, India needs private investment to reimagine hospitality models, develop innovative experiential tourism products, establish globally benchmarked service excellence and build strong community linkages. Mr Shekhawat said, the government has created an enabling environment and now it is the industry's moment to lead, shape, and elevate country's tourism brand globally.

**<><>NITIKA/1525/HRS**

**BS EP-1 28.11.2025**

**EC-SIR**

The Election Commission today said, more than 50 crore 68 lakh enumeration forms have been distributed among electors since the launch of Special Intensive Revision (SIR) Phase -2. It is 99.43 per cent of nearly 51 crore electors to be covered in this phase. The second phase of SIR of electoral rolls has commenced on 4th of this month in nine States and three Union territories. The states and UTs are Chhattisgarh, Goa, Gujarat, Kerala, Madhya Pradesh, Rajasthan, Tamil Nadu, Uttar Pradesh, West Bengal, Puducherry, Lakshadweep, Andaman and Nicobar Islands. The large-scale revision of the electoral rolls will conclude with the publication of the final voter list on 7th February next year.

**RISHU/1642 HRS**